TMEDIA
11వ వార్షికోత్సవం
2016 - 2026
ధన్యవాదాలు!

# ఆశ్రిత

(టీ మీడియా అనుబంధం)

వ్యవసాయం | పశుసంవర్ధక | ఉద్యానవనం | గ్రామీణాభివృద్ధి | అగ్రి వ్యాపారం

రైతు అభివృద్ధే మా లక్ష్యం

# తక్కువ పెట్టుబడి.. ఎక్కువ దిగుబడి..
## వెదజల్లే పద్ధతిపైనే రైతుల మక్కువ..



జూన్ 17 : రైతులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు గడించే విధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో వ్యవసాయంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి అన్నదాతలు అతిక్కువ పెట్టుబడులు పెట్టి...అధికంగా లాభాలు గడించే విధంగా కృషి చేసింది. అందులో భాగంగానే వరిలో వెదజల్లే పద్ధతిని పలు క్లస్టర్ల పరిధిలో రైతులకు అవగాహన కల్పించింది. వెదజల్లే వరిసాగు విధానం ద్వారా అధిక దిగుబడి వచ్చినందున రైతులు ఎక్కువ శాతం ఈ విధానంపై దృష్టి సాదించారు. ప్రస్తుతం అదే విధానంతో ముందుకు సాగుతున్నారు.

### రైతులంతా ఒకేసారి నారు పోసుకోవడంతో...

ఒకేసారి నారు ఎదిగి నాటకు వస్తుంది. ఈ సమయంలే రైతులు, కూలీల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి పర్యిడుతుంది. అసలు రైతు కూలీల కొరత ఉందింట్.. దీన్ని అదనుగా తీసుకుని వాళ్లు తమ కూలిరేట్లను కూడా ఇష్టానుసారంగా పెంచేస్తున్నారు. దీంతో ఈ సమస్య నుండి రైతులు బయటపడేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం నూతన విధానానికి శ్రీకారం చుట్టింది.

### నాట్లువేసే పద్ధతికి స్వస్తి – వెదజల్లే పద్ధతికే విజయం

మార్కెట్‌లోని రకరకాల నాటువేసే మిషన్లు వచ్చినప్పటికీ ఆశించిన ఫలితాలు రాకపోవడంతో రైతులు వాటివైపు మొగ్గుచూపలేదు. ఈ క్రమంలోనే పురాతన కాలం నాటి వెదజల్లే పద్ధతి అనుకూలంగా ఉండటంతో ప్రస్తుతం రైతులు ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారు.

### రంగారెడ్డి జిల్లాలో వెదజల్లే పద్ధతి బాగా పెరుగుతంది

గత నాలుగేళ్లుగా రంగారెడ్డి జిల్లావ్యాప్తంగా ఈ పద్ధతి వెలుగులోకి రంగారెడ్డి జిల్లాలో చాలామంది రైతులు ఈ విధానంపై మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఈ వెదజల్లే పద్ధతిలో సాగువిధానం బాగా పెరిగింది.

### ఖర్చు తక్కువ.. దిగుబడి ఎక్కువ..

సాధారణంగా ఎకరా పొలం నాటు వేయాలంటే కూలీలు రూ.3500 నుంచి రూ.4000ంవరకు తీసుకుంటారు.

- వెదజల్లితే ఎకరాకు కేవలం రూ.400 నుంచి రూ.500 ఖర్చు మాత్రమే అవుతుంది.
- ఇక రైతే స్వయంగా జల్లుకుంటే ఆ ఖర్చు కూడా ఉండదు.
- దిగుబడులు ఎకరాకు 35 నుంచి 45 బస్తాల వరకు వస్తున్నాయి.

### అవగాహన – క్షేత్రస్థాయిలో విజయవంతమైన ప్రయోగాలు

ముందుగా జిల్లా వ్యాప్తంగా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక అవగాహన కల్పించి ప్రతి క్లస్టర్‌లో 50 ఎకరాల చొప్పున వెదజల్లే పద్ధతిలో సాగు చేయించారు.
పలు క్లస్టర్ల పరిధిలో రైతులతో వెదజల్లే పద్ధతిలో సాగు చేయుంతో రైతులు అధిక దిగుబడి సాధించారు. దీంతో ఇతర రైతులు ఫీల్డ్ విజిట్ చేసి అధికశాతం రైతులు వెదజల్లే విధానంపై చొరవ చూపుతున్నారు.

### వెదజల్లే విధానంతో ఎంతో దిగుబడి : శ్రవణ్‌కుమార్, ఈవీఓ



వెదజల్లటం రైతుకు చాలా తేలికైన పని. ఎటువంటి సాంకేతిక పరిజ్ఞానం అవసరం లేకుండానే వరి విత్తనాలను జల్లుకోవచ్చు. అన్ని విధానాల్లోకెల్లా ఇదే ఉత్తమమైన విధానం. మంచి అనుభవం ఉన్న వ్యక్తితో జల్లిస్తే వడిలో సమానంగా వరి విత్తనాలు పడి ఎక్కువ పిలకలు పెడుతుంది. వెదజల్లిన దగ్గరి నుంచి ఎరువులు, మందులు కావలసిన మోతాదులో సరైన సమయంలో అందిస్తే ఆశించిన దిగుబడి వస్తుంది.

## అటవీ, రెవెన్యూ సరిహద్దు భూ వివాదాలు పరిష్కారానికి చర్యలు... జిల్లా కలెక్టర్




- అటవీ, రెవెన్యూ సరిహద్దు భూ వివాదాలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం డి.ఎఫ్.ఓ. అనూజ్ అగర్వాల్ లతో కలిసి అటవీ, రెవెన్యూ భూముల సరిహద్దులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.
- రెవెన్యూ, అటవీ భూమి సరిహద్దులలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపట్టినట్లు, శాఖలు సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలని తెలిపారు.
- జిల్లాలో సీఎం ల్యాండ్స్ మ్యుటేషన్స్, ఫారెస్ట్, రెవెన్యూ సరిహద్దుల వివాదాలు, ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల భూముల సమస్యల గురించి క్షేత్రాధికారులను అడిగి తెలుసుకున్నారు.
- జాయింట్ సర్వే చేపట్టే ముందు అటవీ, రెవెన్యూ అధికారులు కూర్చొని గ్రిడ్ లైన్స్ ఫ్రేమ్ చేసుకొని సర్వే చేసి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.
- ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల భూములకు బోర్ల మంజూరుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. 2008, 2021-22 లలో పంపిణీ చేసిన ఆర్ఓఎఫ్ఆర్ లలో సమస్యలు క్షేత్రస్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు.
- అటవీ సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిదని, కొత్తగా ఆక్రమణలు జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు.

ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్, డిఆర్ఓ సిచిచ్, రామ్మూర్తి, ఖమ్మం ఆర్డిఓ శ్రీనివాస్, ఎఫ్ఆర్ఓ లు, తహశీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను ప్రారంభించనున్న, జిల్లా కలెక్టర్ అంకిత్




రైతులు ఇంటి వద్ద నుంచే యూరియాను ముందస్తుగా బుక్ చేసుకునే సౌకర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ను జిల్లా కలెక్టర్ అంకిత రేపు ప్రారంభించనున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు ఒక ప్రకటనలో తెలిపారు.

- ఈ యాప్ ద్వారా రైతులు తమ మొబైల్ ఫోన్‌లోనే యూరియా అవసరాన్ని నమోదు చేసి ముందస్తుగా బుక్ చేసుకోవచ్చని, బుకింగ్ అనంతరం జారీ అయ్యే బుకింగ్ ఐడి ఆధారంగా సమీప ఎరువుల విక్రయ కేంద్రంలో యూరియాను పొందవచ్చని తెలిపారు.
- ఎరువుల పంపిణీలో పారదర్శకత పెంపొందించటంతో పాటు రైతులకు సకాలంలో యూరియా అందించడమే ఈ యాప్ ప్రధాన ఉద్దేశ్యమని వెల్లడించారు.

జిల్లాలోని రైతులందరూ ఈ సాకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు కోరారు.